తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 14-05-2025 పేజీ :-20

## రాంగ్‌రూట్‌లో బెల్లంకొండ.. అడ్డుకున్న ట్రాఫిక్ పోలీస్

జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీ వద్ద రోడ్డుపై సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్ మంగళవారం హల్‌చల్ చేశాడు. కారులో డ్రైవ్ చే సుకుంటూ రాంగ్ రూట్లో వస్తుండగా గమనించిన ట్రాఫిక్ పోలీస్ ఆయనను అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు కానిస్టేబుల్‌కు, బెల్లంకొండకు మధ్య వాగ్వాదం జరిగింది. కానిస్టేబుల్ ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్‌రూట్‌లో బెల్లంకొండను అనుమతించనని చెప్పడంతో శ్రీనివాస్ అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్

కొమురవెల్లి ప్రజాజ్యోతి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమా లక్ష్మణ్ ముదిరాజ్ మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి పార్టీ ప్రభుత్వంలో మరింత ప్రాధాన్యత కల్పించాలని రాబోయే కార్పొరేషన్లలో ముదిరాజ్ వర్గానికి పదవులు కల్పించేందుకు, వర్గ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక న్యాయం జరిగేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్‌గా, రాబోయే కార్పొరేషన్ చైర్మన్ పదవికి తనకు అవకాశం కల్పించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమా లక్ష్మణ్ ముదిరాజ్

# దమ్ముంటే ఎన్నికలు పెట్టండి

### ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదు

### ప్రజాక్షేత్రంలోకి పోవడానికి కాంగ్రెస్ పార్టీకి భయం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

బడంగ్‌పేట్, మే 13 : కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితారెడ్డి సవాల్ విసిరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటీ నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించారన్నారు. ప్రజలకున్న ఇబ్బందులను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లోకి వెళ్లి సమాధానం చెప్పే దమ్మూ ధైర్యం లేదన్నారు. ధైర్యం లేకనే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేస్తూ వస్తున్నారన్నారు. ఎన్నికలు పెడితే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

**ప్రజా సంక్షేమమే మా లక్ష్యం..**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా అందించామన్నారు. మహిళల జీవితాల్లో వెలుగు నింపే ప్రయత్నం చేశామన్నారు. ఇప్పటికీ ప్రజల సంక్షేమమే మా ప్రథమ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. మహిళలకు ఇస్తామన్న 25వేల రూపాయలు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ కిట్లు కూడా రాకుండా చేశారని ఆమె ఆరోపించారు. కార్యక్రమంలో బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రామ్, మాజీ చైర్మన్ అబ్దుల్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ట్రేడింగ్‌తో కోట్లు కొల్లగొడుతున్నారు..!

అధిక లాభాలు ఆశచూపి.. ముగ్గులోకి దించి..

ఒక్కొక్కరు పలు బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్లు..

అయినా బాధితులకు అనుమానం కల్గని వైనం..

ఒక్కో ఘటనలో కోట్లు కొట్టేస్తున్న సైబర్‌నేరగాళ్లు



13లో

## శ్రీ యోగానంద లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకున్న మారుతి కిరణ్ బూనేటి



**పరిగి, మే 13: (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం రాకంచెర్ల గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ యోగానంద లక్ష్మి నరసింహా స్వామి వారిని బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, శేరి రాంరెడ్డి, రాజు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు మాణిక్యం, బిజేవైయం పరిగి అసెంబ్లీ కో కన్వీనర్ మనోహర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, మండల బిజెపి నాయకులు ప్రకాష్, రవి, మల్లేష్, రామచంద్రయ్య, శేఖర్, నరసింహులు,శివ, శ్రీశైలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోని పూర్వపు కళాకారులకు ప్రోత్సాహం అందించాలి

**౼కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్**

గ్రామాలలోని పూర్వపు కళాకారులకు ప్రోత్సాహం అందిస్తే వారి అందించే కథలను విని, ప్రజలు కూడా చైతన్యవంతులు అయ్యే అవకాశాలు ఉందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్ అభిప్రాయపడ్డారు.ఏళ్ల క్రితం గ్రామాలలో కళాకారులు వివిధ రకాలైన దేవుళ్లకు సంబంధించి కథలు రాత్రి సమయాల్లో గ్రామాల్లో ప్రజలకు వివరించేవారని,కాలక్రమేనా అవి కూడా కనుమరుగు అయ్యాయని ఆయన అన్నారు,మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఎల్లమ్మ కథను నాట్య కళాకారులు ఈనెల 16,18,తేదీలలో స్థానికులతో పాటు పరిసర గ్రామ ప్రజలకు కూడా వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అందుకు సంబంధించి కొంతమంది కళాకారులు కథలను వినిపించడానికి ముందు రావడం జరిగిందని చెప్పారు.ప్రస్తుత తరుణంలో ప్రజలకు ఇటువంటి కథలు అవసరమని,అందుకోసం ప్రాక్టీస్ చేస్తున్న కళాకారులకు బుర్ర మురళి గౌడ్ 5000 రూపాయలు ప్రోత్సాహకం వారికి అందజేశారు.కనుమరుగవుతున్న నాట్య కథల కళాకారులకు ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందిస్తే నేటి తరం యువత లో కూడా నైపుణ్యం, ఆలోచన విధానాలు పెరుగుతాయని బుర్ర మురళి గౌడ్ అన్నారు,ఈ కార్యక్రమంలో బొమ్మిడాల శంకర్,పిల్లి మధు,పెద్దపులి సతీష్,బాసంపల్లి నర్సింలు,తలారి హనుమంతు, గులేగారి రవి,పిల్లి నరేష్,మస్కూరి కన్నయ్య,కుమ్మరి వినయ్,సంద్ర విష్ణు,కొత్తపల్లి నగేష్,బెస్త శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.



## గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ఆంజనేయ స్వామి అభిషేక పూజలు

**- కోహెడ రామాలయంలో ఆధ్యాత్మిక తేజంతో వెల్లివిరిసిన విశేష పూజా కార్యక్రమం**



**కోహెడ, మే 13 (ప్రజా జ్యోతి):** కోహెడ మండల కేంద్రంలోని హరిహర క్షేత్రం రామాలయంలో, గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ మహాస్వామికి ఘనంగా అభిషేక పూజలు నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి నేతృత్వంలో ఈ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.పురోహితుడు డాక్టర్ కోహెడ ప్రసాద రావు పర్యవేక్షణలో వేదమంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా పూజ గవ్వ వంశీధర్ రెడ్డి దంపతులు స్వయంగా పంచామృత అభిషేకం, మన్యు సూక్త అభిషేకం, షోడషోపచార పూజలు, మంత్రపుష్పం, మంగళహారతులతో స్వామివారిని పూజించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలా దారులకు బిక్ష వితరణ, భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ,హనుమాన్ మాల ధరించడం, ఆంజనేయ స్వామి భక్తి హిందూ సంస్కృతిలో భాగం, ఈ భక్తి భావన వల్ల ప్రజల్లో ప్రేమ, శాంతి, సేవా భావన పెరుగుతుంది. హిందువుల ఐక్యత కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో అవసరం అన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి ఆశీర్వాదం కోసం ఈ పూజలు నిర్వహించాం. భవిష్యత్తులో హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్యా, వైద్యం రంగాలలో కూడా సేవలందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు గవ్వ కిషన్ రెడ్డి, వలుస సుభాష్, వేముల వీరస్వామి, యువసేన సభ్యులు మొలుగూరి హరికృష్ణ, గుగ్గిళ్ల కార్తీక్, మర్రి అనిల్, భీమ్రెడ్డి జీవన్ రెడ్డి, గడిపే సుజిత్, కొనవేణి బాలకిషన్, మాజీ ప్రజా ప్రతినిధులు, హనుమాన్ మాలా దారులు, పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


## హుస్నాబాద్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి



**హుస్నాబాద్, మే 13 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యటించి పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని బంజారా భవన్ వెనకాల మిషన్ భగీరథ ట్యాంక్ పక్కన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కోసం గుర్తించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఆర్ అండ్ బి అధికారులకు ఆ స్థల నమూనా ఆధారంగా భవన నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఎల్లమ్మ చెరువు కట్టపై సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. పట్టణ పరిధిలోని ఉమ్మాపూర్ శివారులో గుట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చదును పనులు వేగంగా జరుగుతున్నందున నెల రోజుల్లోపు చదును చేసి ఆ స్థలాన్ని ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు అందించనున్నట్లు తెలిపారు. జిల్లెల గడ్డ ప్రాంతంలో నేషనల్ అకాడమిక్ సెంటర్ భవన నిర్మాణానికి సేకరించిన రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థలాన్ని చదును చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి క్షేత్రస్థాయిలో సందర్శించి కొత్తగా 150 పడకల ఆసుపత్రి సాంక్షన్ అయినందున ఇప్పుడున్న పాత ఆసుపత్రి భాగాన్ని కూల్చేసి దాని స్థానంలో కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని టీజీ ఎంఎస్ఐడిసి అధికారులకు తెలిపారు. పాత భవనంలోని పలు విభాగాలు కొత్తగా నిర్మించిన ఎంసిహెచ్ లోకి మార్చాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డిఓ రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.







## ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన..

**వ్యవసాయ విస్తరణ అధికారిని సంతోష**

**కల్హే ర్. 13.మే. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో అవగాహన సదస్సు మాట్లాడుతూ వ్యవసాయ రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంతోష. తెలిపారు ఆమెకల్హేర్ రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై రైతులకు అవగాహన సూచనలు ఫార్మా రిజిస్ట్రేషన్ వలన లాభాలు వంటివి తెలపడం జరిగింది . రైతులు విధిగా . పట్టా పాస్ పుస్తకం - ఆధార్ కార్డు అనుసంధానం చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం రైతుకు గుర్తింపు కార్డు అందజేస్తుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి రైతులకు అవగాహన మండలానికి చెందిన పలు రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పేదలకు వెంటనే డబల్ బెడ్ రూములు ఇవ్వాలని సిపిఐ రామకృష్ణ



**శేరిలింగంపల్లి,మే13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్ ప్రాంతం హైటెక్ సిటీ కి కొత్తపేట దూరంలో ఉంది. మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.పాలకులు వెంటనే స్పందించి మౌలిక వసతు లును కల్పించాలని సిపిఐ రామకృష్ణ అన్నారు. మియాపూర్ శాఖ ఐదవ మహాసభ ఆల్విన్ కాలనీలో నిర్వహించడం జరిగింది.ఐదో మహాసభ సందర్భంగా ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం సెక్రటరీ రామకృష్ణ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా బాధ్యులు కె చందు యాదవ్ పాల్గొని నూతన శాఖను ఏర్పాటు చేయడం జరిగింది మియాపూర్ శాఖ కార్యదర్శిగా కొమ్ము పరమేష్ సహాయ కార్యదర్శిగా మల్లయ్యను ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అని శేరిలింగంపల్లి మండల కార్యదర్శి టి రామకృష్ణ ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు తుపాకి రాములు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట మే 13 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు ఎరుకలి ముత్తమ్మ కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ముత్తమ్మ మరణం వార్తను తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ. 5 వేలు, కేశంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణ గౌడ్ రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు సాంఘుతిని తెలిపారు. ముత్తమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గుండ్రాతి రమణ గౌడ్, జూలపల్లి అనసూయమ్మ, రొయ్యల ఆంజనేయులు, ఎరుకలి పోచయ్య, ఎరుకలి గణేష్, ఎరుకలి జంగమ్మ, ఎరుకలి పాపమ్మ తదితరులు పాల్గొన్నారు

## చందానగర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించిన బిజెపి పార్టీ నేతలు



**శేరిలింగంపల్లి, మే 13 (ప్రజాజ్యోతి):** చందానగర్ పరిసర ప్రాంతాలలో ఉంటున్న సీనియర్ సిటిజన్స్ ,మహిళల అభ్యర్థన మేరకు మంగళవారం పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తీర్చాలని ఉన్నతాధికారులను కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్, టీపీసి సభ్యులు బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ...చందానగర్ లో ఉంటున్నటువంటి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎన్నో సంవత్సరాలుగా సరైన వసతులు లేక స్థానిక ప్రజలు ,సీనియర్ సిటిజన్స్ అనేక విధాలుగా ఇబ్బందులు పడడమే కాకుండా పార్కింగ్ సమస్య అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని రవి కుమార్ యాదవ్ తెలిపారు .ఈ విషయంపై స్థానిక పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన ద్వారా సంబంధిత అధికారులకు కార్యాలయ మార్పుకు సంబంధించిన విషయం పై చర్చించి పై అధికారులకు లెటర్ ద్వారా ఆదేశాలు జారీ చేపించామని తెలుపుతూ ఈ కార్యాలన్నీ వెంటనే ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాంతానికి లేదా ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ పై అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరుతూ అవసరమైతే ఎంపీ తో ఉన్నతాధికారులతో మాట్లాడి మా యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలవకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఉండాలని పోస్ట్ మాస్టర్ వెంకటేష్ గౌడ్ ని కోరుతూ వినతి పత్రం అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి, శ్రీనివాస్,వెంకటేష్,కృష్ణమూర్తి, శేఖర్ ముదిరాజ్ ,శంకర్ రెడ్డి,పృధ్వి గౌడ్,కృష్ణ కాంత్, మూర్తి ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బస్తి కాలనీలలో అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

**- కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,మే 13 (ప్రజాజ్యోతి):** నానక్ రామ్ గుడా లో రూ 68.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో రూ 68.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కాలనీ వాసులు మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ... సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు.గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు కైలాష్ సింగ్,సుమన్,శ్రీకాంత్ రెడ్డి,బాబ్లీ సింగ్,గోపాల్ ,గణేష్ సింగ్,రంజిత్ సింగ్,విశాల్, విక్కీ,శంకేష్,శ్రీను,వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఈలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు



**హైదరాబాద్, మే 13 (ప్రజా జ్యోతి) :** సిబిఎస్ఈ ఫలితాల్లో హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారాని స్కూల్ వైస్ చైర్‌పర్సన్ ప్రార్థన మణికొండ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులలను స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తో కలిసి ఆమె అభినందించారు. మంగళవారం విడుదలైన ఫలితల్లో పోలెపెద్ది లాస్య శ్రీకరి(97.17), అర్హీల్ రాహుల్ షా(96.17), బందరు వి.వి.అగస్త్య(95.33), శ్రేయాంష్ మెహతా(95.17), జాన్వి భగవాని(94.33), ఆర్కిట్ చవన్(93.33), బౌమిక్ ఎస్వీఎన్ఎల్.నాయుడు(92.00), సంజన చౌహాన్(92.17), కునాల్ సింగ్(92.33), పప్పుల సాయి విదాత్(92.33), నేహాల్ చేతల(92.33), తిమ్మసారథి భువన కుమార్(92.00), పృథ్వీ అగర్వాల్(91.50), పునీత్ శర్మ(90.83) శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు.

# మే 15 నుండి రెండు రోజుల సిఐఐ ఎక్స్‌పో-25

హైదరాబాద్, మే 13 (ప్రజా జ్యోతి) : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ)- గ్రీన్ బిజినెస్ సెంటర్ మే 15, 16 తేదీలలో హైదరాబాద్ హెచ్ఐసిసిలో 21వ ఎడిషన్ గ్రీన్ సిమెంటెక్ 2025 సదస్సు, ఎక్స్‌పోజిషన్‌ను నిర్వహిస్తున్నట్లు సిఐఐ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సిమెంట్ తయారీదారుల సంఘం(సిఎంఎ) భాగస్వామ్యంతో నిర్వహించ బడుతోందన్నారు. రోడ్ టువార్డ్స్ నెట్ జీరో కార్బన్(జీరో కార్బన్ దిశగా ప్రయాణం) అనే నేపథ్యంతో, నిర్వహించబడనున్న గ్రీన్ సిమెంటెక్-25, సిమెంట్ పరిశ్రమ నాయకులు, పర్యావరణ పరిరక్షణ నిపుణులు నికర, సున్నా పరివర్తన దిశగా తాజా పురోగతులను చర్చించడానికి ఒక శక్తివంతమైన వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

# హైసియా స్పోర్ట్స్ టోర్నమెంట్ చాంపియన్ గా ఇన్ఫోసిస్

**-విజేతలకు అవార్డులు అందజేసిన భారత బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్**



హైదరాబాద్, మే 13 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్(హైసియా) నిర్వహించిన నగరంలోని అతిపెద్ద ఇంటర్ కార్పొరేట్ స్పోర్ట్స్ టోర్నమెంట్ 2024-25లో ఇన్ఫోసిస్ లిమిటెడ్ ఓవరాల్ చాంపియన్‌షిప్ సొంతం చేసుకుంది. టీసీఎస్ రన్నరప్‌గా నిలవగా, సింక్రోనీ మూడో స్థానం సాధించింది. గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో భారత బ్యాడ్మింటన్ జాతీయ కోచ్ పుల్లెల గోపీచంద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ గచ్చిబౌలి వీపీ, డీసీ హెడ్ రఘు బొడ్డుపల్లి, హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందెల్ల పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కేశంపేట మే 13 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు ఎరుకలి ముత్తమ్మ కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ముత్తమ్మ మరణం వార్తను తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ. 5 వేలు, కేశంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణ గౌడ్ రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు సాంభూతిని తెలిపారు. ముత్తమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గుండ్రాతి రమణ గౌడ్, జూలపల్లి అనసూయమ్మ, రొయ్యల ఆంజనేయులు, ఎరుకలి పోచయ్య, ఎరుకలి గణేష్, ఎరుకలి జంగమ్మ, ఎరుకలి పాపమ్మ తదితరులు పాల్గొన్నారు

# డైరెక్టర్ శివరాంరెడ్డిని సన్మానించిన భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 13 (ప్రజాజ్యోతి): మూఢనమ్మకాలను సమాజంలో నుండి నిర్మూలించి, దూరం చేయటానికి తెలంగాణ సంస్కృతిక శాఖ వారి సహకారంతో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిశీధి నిర్ణయం నాటకం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించిన శివరామిరెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. 1950 దశకంలో తెలంగాణ రాష్ట్రంలోనే కాక యావత్ భారతదేశం లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు గూడు కట్టుకుని ఉండేవిఅందులో భాగంగానే గద్వాల్ యూపీలోని భాగంలో రంగస్థలం నటుడు డైరెక్టర్ ఆశ్చిరచ కోతల నాటకం ద్వారా గద్వాల్ ఏరియాలో మూఢనమ్మకాలను దూరం చేయటానికి ప్రయత్నించారు.ఆశ్చర్య కోతల,, తెలుగులోకి అనువదించి ఉన్న శ్యామ్ ద్వారా సేకరించి కరీంనగర్ గుండుపల్లి శివరాం రెడ్డి ఎం.పి.ఏ. ఎన్ ఎస్ డి శిశీధి నిర్ణయం పేరుతో నాటక రంగం ద్వారా తెలంగాణ సమాజం ముఖ్యంగా పల్లె ప్రాంతాలు కొన్ని మూఢనమ్మకాలు పట్టణ కాలనీ వారి కూడా మూఢ నమ్మకాలను దూరం చేయటానికి ప్రయత్నం చేశారు.నాటకం ద్వారా మూఢనమ్మకాలు ఎంత ఘోరంగా ప్రాణాలు తీస్తాయో సమాజంను పట్టిపీడిస్తూ గందరగోళం సృష్టిస్తాయో పగలు ప్రతీకారాలు మోసం స్వార్థం మంచి స్నేహాలను కూడా చెడగొట్టే మూఢనమ్మకాలను సమాజం నుండి దూరం చేయటానికి నాటక ప్రదర్శన చేయాలని సంకల్పించి 10 రంగస్థలం నాటకాలుకళ్లకు కట్టినట్టు ప్రదర్శించడం జరిగింది. కరీంనగర్ గుండుపల్లి శివరామిరెడ్డి బేరి రామచందర్ యాదవ్ సహాయ సహకారాలతో ముఖ్య కూడలి హైదరాబాద్ నడిబొడ్డిలో ఉన్న రవీంద్ర భారతి లో,, నిశిధి నిర్ణయం,, నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది దీని ముఖ్య ఉద్దేశం నిషీధ అంటే మూఢనమ్మకాన్ని నిషేధించడం జనాల్లో ఉన్న మూఢనమ్మకాలను కూకటి వేళ్ళతో పెకిలించి తీసివేయాలని ఈ నాటకం యొక్క ముఖ్య ఉద్దేశం ముఖ్యంగా తెలంగాణ పల్లె ల్లో మూఢనమ్మకాలకు బలి అవుతున్న ప్రజలు కోకొల్లలు పేద ప్రజలు మూఢనమ్మకాలతో భీతిల్లి భయాందోళనలో కూరు కొని బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. మొత్తం గ్రామాలకు గ్రామాలే ఖాళీ చేసిన ఉదాహరణలు ఉన్నాయి ముఖ్యంగా దెయ్యాలు భూతాలు మరియు ప్రే తపిశాచి లు బహణమతి అనేక అనేక మూఢనమ్మకాలను దృష్టిలో పెట్టుకొని పల్లెలు కష్టాల పాలవడం మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం.జి శివరామిరెడ్డి తన ప్రయత్నంలో భాగంగా హైదరాబాద్ సిటీలోని కొంతమంది పెద్దల ద్వారా,భేరీ రామ్ చందర్ యాదవ్ కళాలను కళాకారులను ఎప్పుడు గౌరవిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వీధి నాటకాలను కళాకారులను గౌరవిస్తూ వాళ్లకు సహకారాలు అందిస్తున్నాం సహాయ సహకారాల,తో రంగస్థలం నాటకం ద్వారా మూఢనమ్మకాలు దూరం చేయాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు ఈ నాటకమును వేరే వేరే ప్రాంతాల్లో కళ్లకు కట్టినట్టు పదిసార్లు ప్రదర్శించడం జరిగింది.నిశీధి నిర్ణయం నాటకం ద్వారా ప్రజలు తెలివి తెచ్చుకుని మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ఈ నాటకం ద్వారా తెలపడం జరిగింది ఎన్నో అవార్డులు పొంది సింగిడి అవార్డు పొందిన శివరామిరెడ్డి అనువాదం చేసిన శ్యామ్ రాజన్న పుల్లయ్య లక్ష్మణ్ రాజారావు కరుణ సత్యభామ జయవర్ధన్ మోహన్ హేమ లక్ష్మణ్ మనోహర్ శ్రీకాంత్ హర్ష ఆర్ శేఖర్ సాయంతో ఈ నాటకాన్ని ప్రదర్శించటానికి సిద్ధంగా ఉన్నారని ఎవరైనా పెద్దలు దీన్ని ప్రోత్సహించి పిలిపించుకుంటే నాటక ప్రదర్శన నిషేధి నిర్ణయం ప్రదర్శిస్తామని తెలియజేయడం జరిగింది ప్రజలు కూడా తెలివిగా మూఢనమ్మకాలను నమ్మకుండా మోస జాతకాలు మోసపూరితమైన మనుషుల ద్వారా దూరంగా ఉండి ఇల్లును పాడుచేసుకోకుండా ఇల్లుగుళ్ల చేసుకోకుండా జాగ్రత్త పడుతూ సమాజంలోని వారందరిని కూడా చైతన్య పరుస్తూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని శివరామిరెడ్డి కోరడం జరిగింది ఈ విషయంలో పల్లె ప్రాంతంలోనే పుట్టిన తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ సందేశం ఇస్తూ మాట్లాడారు ముఖ్యంగా పల్లె ప్రాంతాల్లోనూ పట్టణాల్లోనూ పేద ప్రజలను కాలనీలో మూఢ నమ్మకాల ద్వారా భాణమతి చెడిది ఏవో ఏవో మూఢనమ్మకాలను దూరం పెట్టి సుఖ సంతోషంతో బ్రతికి....జన జీవనాలకు చెప్పాలని కోరడం జరిగింది . నాటక రంగ డైరెక్టర్ రంగస్థలం జి రాము శివరామిరెడ్డి నాటక బృందం లోని సభ్యులను సత్యభామ పాత్ర దారిణి ఆయిన కరుణ అందరికీ కూడా అభినందిస్తూ మెచ్చుకోవడం జరిగింది ఇదేవిధంగా ఇంతకుముందు కూడా ప్రజల సహాయం కొరకు మూఢనమ్మకాలు దూరం చేయటం కొరకు రంగస్థలం నాటకం ప్రదర్శించండి. రాము ప్రజలు వేనోళ్ళ పొగడ బడి అభివృద్ధి చెందాలని వబేరి రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది.

# ఉపాధి కూలీల బిల్స్ వెంటనే విడుదల చేయాలి




చేవెళ్ల మే 13(ప్రజా జ్యోతి): ఉపాధి కూలీల బిల్స్ వెంటనే విడుదల చేయాలని బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల మహాసభలు అంబేద్కర్ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతాయ్య పాల్గొని మాట్లాడుతూ... ఉపాధి కూలీలకు పనులు చేసే దగ్గర కనీస వస్తువులైన మంచినీళ్లు టెంటు వైద్య కిట్టు రవాణా సౌకర్యం పారలు గడ్డపారలు సరైన సదుపాయాలు లేకుండా పనులు చేయిస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీలు పనులు చేస్తుంటే కనీస వేతనం కూడా రావడం లేదని ఐదు వారాల నుంచి ఉపాధి కూలి డబ్బులు పెండింగ్లో ఉన్నాయని ఏం తిని పనిచేయాలో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కు రెండు లక్షల 85 వేలకోట్ల రూపాయలు కేటాయించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 700 ఇవ్వాలని 200 రోజులు పనులు కల్పించాలని కూలి లందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేసి వారి అకౌంట్లో వేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ...2005 కు ముందు వామపక్ష పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన చట్టం కావాలని పోరాడితే 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకం తీసుకువచ్చి పేద ప్రజలకు ఉపాధి పనులు కల్పిస్తుందని అది ఎర్రజెండా సిపిఐ పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పథకానికి నిధుల కోత విధించి నిర్వీర్యం చేస్తూ పథకాన్ని ఎత్తేశే దిశలో ఆలోచన చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఉపాధి కూలీల పథకం జోలికి వస్తే ఖబర్దార్ అని మోదీ బిజెపి ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె రామ స్వామి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం, బి కే ఎమ్ యుజిల్లా అధ్యక్షులు జే అంజయ్య, ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఇస్కాఫ్ జిల్లా అధ్యక్షుడు మక్బూల్, సిపిఐ మండల కార్యదర్శి నక్క జంగయ్య, సత్తిరెడ్డి, శ్రీనివాస్, సుధీర్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు- మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్



**రాజేంద్రనగర్, మే 13 (ప్రజా జ్యోతి) :** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు సాధించాయని శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో జిల్లా మూడవ ర్యాంకుతో పాటు మండల లో మొదటి ర్యాంకు సాధించిన 574 మార్కులు సాదించిన విద్యార్థిని పూజిత, అదేవిధంగా 500కు పైగా మార్కులు సాధించిన సిద్దు, వర్షిని లను సన్మానించి వారికి 20వేల నగదు బహుమతిని పెద్ద షాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ తో కలిసి నగదు బహుమతి అందజేసిన శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎస్సై నరసింహారావు పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తన సొంత నిధుల నుండి 6,000 రూపాయలను విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మాయలో పడుద్దని ప్రైవేటు లో బోధన తక్కువ ఆర్భాటం ఎక్కువ ఉంటుందన్నారు. తన సొంత గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల కృషివల్లే విద్యార్థులు జిల్లా స్థాయిలో పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలకు పేరు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని వారి బోధనతో విద్యార్థులు అన్ని విధాల విద్యను అభ్యసించి ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు మరింత ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ డిజిటల్ స్క్రీన్లు ఉన్నాయని వచ్చే విద్యా సంవత్సరం నుంచి సైన్స్ ల్యాబ్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. పాఠశాల విద్యార్థులు గతంలో సైన్స్ ఫెయిర్ లో మండల జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకున్నారని రాష్ట్రానికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులదే అన్నారు. ప్రతి ఒక విద్యార్థి తన గోల్ను దృష్టిలో ఉంచుకొని చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉపసర్పంచులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, విద్యార్థుల, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు కేటాయించిన స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

**కార్పొరేటర్ కొప్పులకు హిమపురి కాలనీవాసుల విజ్ఞప్తి**



**అబ్దుల్లాపూర్ మెట్టు మే13 (ప్రజా జ్యోతి)** మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి డివిజన్ పరిధిలోని హిమపురి కాలనీలో కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కొన్ని సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. హిమపురి కాలనీ రోడ్ నెంబర్ 3 లో కాలనీ లేఔట్ లో సుమారు 400 గజాల ఓపెన్ ప్లేస్ స్థలాన్ని పాఠశాలకు కేటాయించడం జరిగిందని ఆ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాలనీవాసులు అందరికీ ఉపయోగపడేలా కాలనీ సంక్షేమ భవన నిర్మాణం కోసం కృషి చేయాలని, ఈ స్థలానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కొప్పులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తానని, హిమపురి కాలనీ పార్కు స్థల వివాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ ఇక్కడకు వచ్చి సర్వే చేయించడం జరిగిందని, తదుపరి నివేదిక వచ్చిన తర్వాత భవిష్యత్తు కార్యాచరణ చేపడతామని, బిల్డింగ్స్ కు పర్మిషన్ ఇచ్చేముందు అధికారులు లేఅవుట్లను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హిమపురి కాలనీలో గతంలో డ్రైనేజీ సమస్య ఉండేదని, నేడు ఆ సమస్య కనుమరుగైందన్నారు. సహారా ఎస్టేట్ నుండి హిమపురి కాలనీ మీదుగా బాక్స్ నాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, కొన్ని డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ కవర్స్ దెబ్బ తినడం జరిగిందని, సమస్య పరిష్కారం కోసం హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్పి అధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జడిగం రాములు, సముద్రాల బద్రీనాథ్, గోపి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర కాలనీకి సిసి రోడ్ మంజూరు

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు**



**చేవెళ్ల మే 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వీరభద్ర కాలనీకి సీసీ రోడ్డు మంజూరు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. వీరభద్ర కాలనీకి చెందిన ఉడుత రఘు కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి మా కాలనీలో రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సిసి రోడ్డు వేయించాలని విన్నవించారు. మంగళవారం ఎమ్మెల్యే వీరభద్ర నగర్ కాలనీలో సందర్శించి యాక్సిస్ బ్యాంక్ నుండి మైసమ్మ దేవాలయం వరకు సిసి రోడ్డు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రతి కాలనీకి సిసి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సిసి రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అవుసుల శ్రీనివాస్,మంగలి యాదగిరి, మద్దెల చింటూ, గోపాల్, అభిలాష్ రెడ్డి, శివ కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు.



# సంతలో కనీస వసతులు కల్పించాలి

**డిప్యూటీ కమిషనర్లు రవీందర్, వెస్లీ**

**ఆకస్మికంగా సంతను తనిఖీ చేసిన అధికారులు**

**యాచారం, మే 13 (ప్రజాజ్యోతి):** మూడు జిల్లాల కూడలి సంగమమైన మాల్ సంతలో నిర్వాహకులు వసతుల్ని కల్పించాలని అధికారులు సూచించారు. డిప్యూటీ కమిషనర్లు రవీందర్, వెస్లీ, డిపిఓ సురేష్ మోహన్, డిఎల్పిఓ సాధన, ఇన్చార్జి ఎంపీడీఓ శైలజ మంగళవారం పశువుల సంతను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి వసతుల్ని సంతకు వచ్చే రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం సంత జరుగుతున్న క్రమంలో అనేకమంది రైతులు మూగజీవాల క్రయ విక్రయాల కోసం సంతకు వస్తుంటారని సంతలో నిబంధనల మేరకు వసతుల్ని కల్పించాలని అన్నారు. సంతకు వచ్చే వారికోసం మంచినీళ్ళ వసతితో పాటు మూగజీవాలకు నీడనిచ్చేలా టెంటు సౌకర్యం కల్పించాలన్నారు. లేని క్రమంలో చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాల్ గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలు ఏపుగా పెరిగేలా వాటి సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పర్మిషన్స్ లేకున్నా.. అడ్మిషన్స్



**చేవెళ్ల మే 13(ప్రజా జ్యోతి):** సీబీఎస్ఈ పర్మిషన్ లేకున్నా అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సీబీఎస్ఈ సిలబస్కి ప్రభుత్వం ఏ పాఠశాలకి అనుమతి ఇవ్వలేదన్నారు. కానీ కొన్ని పాఠశాలలో సీబీఎస్ఈ లేకున్నా సిబిఎస్ఈ పేరుతో అడ్మిషన్లు చేపడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులు తల్లిదండ్రులు మీ పిల్లలని అడ్మిషన్ చేసే ముందు ఆలోచించుకోవాలని అడ్మిషన్ చేసి మోసపోవద్దని సూచించారు. పుస్తకాలు బ్యాగులు యూనిఫామ్స్ షూస్ గైడ్స్ అసైన్మెంట్స్ రకరకాల ఫీజుల పేరుతో విద్యారంగంలో ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ శ్రీ చైతన్య నారాయణ కళాశాలలో విద్యార్థులను అడ్మిషన్ చేయొద్దని కోరారు. చేవెళ్లలో సీబీఎస్ఈ పేరుతో అడ్మిషన్లు చేపడుతున్న చేవెళ్ల విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలో అడ్మిషన్లు చేయవద్దని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, మే 13(ప్రజాజ్యోతి):** కొందుర్గ్ మండలంలోని విశ్వనాథ్ పూర్,వెంకిర్యాల గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సు కి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. జిల్లాలోనే పైలట్ ప్రాజెక్టుగా కొందుర్గ్ మండలం ను ఎంపిక చేశారు.కావున భూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవడానికి రైతులు,భూ యజమానులు సదవకాశాన్ని వినియో గించుకోవాలని కోరారు.భూ భారతి చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,తహసీల్దార్ రమేష్ కుమార్, దామోదర్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్,మల్లేష్ గౌడ్,లింగం గౌడ్, మాసయ్య, రామకృష్ణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారానికి పలువురిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు

**కూకట్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి గ్రామంలో వేంచేసివున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈనెల 16న కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీష్ గౌడ్ నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన కూకట్ పల్లి సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో మాధవరం శ్రీనివాస రావు, మేకల సుదర్శన్, చెదురువల్లి శ్రీనివాస్ గౌడ్, ముసలి బాలరాజ్, చేరుకుల రాజు యాదవ్, అరిగే శ్రీనివాస్, అంకెనపల్లి రాము, రవీందర్ గౌడ్, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషపాక నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# పైలెట్ ప్రాజెక్టును రైతులు ఉపయోగించుకోవాలి

- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ, వ్యవసాయ అధికారులు
- చౌదర్పల్లిలో రైతుల సంక్షేమ కమిటీ సమావేశం



**యాచారం, మే 13 (ప్రజాజ్యోతి):** చౌదర్పల్లిలో రైతు వేదిక వద్ద మంగళవారం రైతుల సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొని కమిటీ ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్టు అంశాలను రైతులతో చర్చించారు. వ్యవసాయ యంత్ర పరికరాలు డ్రిప్, స్ప్రింక్లర్ ల కోసం దరఖాస్తు చేసిన రైతులను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో సబ్సిడీ మొత్తం చెల్లించాలని కోరారు. వ్యవసాయంలో మెరుగైన లాభసాటి పద్ధతుల కోసం ప్రభుత్వం నుంచి వ్యవసాయ పథకాల ప్రయోజనాల లబ్ధి పొందాలని తద్వారా వాటిని అంది పుచ్చుకోవాలని సూచించారు. రైతులకు సంక్షేమ పథకాల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదును వివరించారు. రైతుల సంక్షేమ కమిటీ ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్టును సమర్ధవంతంగా ఉపయోగించు కోవాలని వివరించారు. సమావేశంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి నరసింహ రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు సుజాత, ఎంఏఓ రవినాథ్, ఉద్యాన శాఖ అధికారి నవీన, గడ్డమల్లయ్యగూడా, చౌదరిపల్లి, గున్గల్, మొండిగౌరెల్లి రైతులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ విద్యార్థుల అసాధారణ విజయాలు గర్వకారణం

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ (ప్రజా జ్యోతి ) :** బోయినపల్లి సీతారాం పురం లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ పాఠశాల విద్యా ప్రావీణ్య వారసత్వాన్ని నిలబెట్టుకుంటు ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల విజయం పాఠశాలకే గర్వకారణం అని కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి అన్నారు.మంగళవారం %ఎంఎవ% పదవ తరగతి ఇంటర్ ఫలితాలు వెలువడ్డాయి ఈ ఫలితాలలో సెయింట్ పీటర్స్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడం తోపాటు పదవ తరగతి ఫలితాలలో అక్షయ్ బోర 578 /600 , శ్వేతా బోయినపల్లి 576 /600 , ఆంశిక , మృదుల్య 569 /600 , జయాదిత్య 566 /600, అభిరాం సాయి 564 /600 . అత్యుత్తమ ఫలితాలు సాధించి తిరుమలగిరి మండలం లో మొదటి స్థానం లో నిలిచారు అదే విధముగా ఇంటర్ ఫలితాలలో పియంశ (%వీజు%) 470 /500, ఖ్యాతి సాయి శ్రీ (%దీఆజు%) 431 /500, కనిష్క 477 /500, మోహద్. అహ్మద్ 468 /500 , అమీషా 468 /500, గుంజం (కామర్స్ ) లో 468 /500 లు మంచి మార్కులు సాధించి టాపర్స్ గ నిలిచారు ఈ సందర్భంగా పాఠశాలదఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను



కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి, ప్రిన్సిపాల్ సువర్ణ లు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు,20శాతానికి పైగా 90శాతం కన్నా ఎక్కువ మార్కులు సాధించడం పాఠశాల సమగ్రత,విలువలపై ఆధారపడ్డ విద్యాప్రక్రియపై పటిష్ట నిబద్ధతను ప్రతిబింబిస్తోందని అన్నారు.ఈ ఫలితాలు తమ విద్యార్థుల శ్రమకు,టీచర్ల అంకితభావానికి, తల్లిదండ్రుల మద్దతుకు ప్రతిబింబం అని,తాము కేవలం మార్కులకే కాదు విలువలతో కూడిన ప్రావీణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యం కృషిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి లో వరద బీభత్సం - ప్రజల ఇండ్లలోకి చేరిన వరద నీరు

**కూకట్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి) :** చిన్నపాటి వర్షానికి కూకట్ పల్లి ప్రాంతంలో సోమవారం భారీగా నీటి నిల్వలు ఏర్పడి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వర్షం తక్కువగానే ఉన్నప్పటికీ, రోడ్లన్నీ చెరువులాగా మారి వరద నీరు ఇళ్లల్లోకి వచ్చి ఇంట్లోనీ వస్తు సామాగ్రి అన్ని పాడైపోయాయి. వరద నీరుతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఘటన స్థలానికి వెళ్లి ప్రజలను పరామర్శించారు. బియ్యంతో పాటు వంట సామాగ్రి అన్ని పాడైపోవడంతో నష్టపోయిన కుటుంబానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆర్థిక సహాయం ఇచ్చి ఆసరాగా నిలిచారు, అనంతరం వారు మాట్లాడుతూ ఈ పరిస్థితికి ప్రధాన కారణం హైడ్రా పనులను ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా ప్రారంభించడమేనని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడం చెరువులోని మట్టిని తవ్వి గుట్టలుగా పోయడం వల్ల డ్రెయినేజీ వ్యవస్థ నిలిచిపోయింది. ప్రజల జన జీవనం అతలాకుతలమైందనీ వారు తెలియజేశారు. స్థానిక పాలకులు, జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి హైడ్రా పనుల సమర్థవంతమైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం ముందు డ్రెయినేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు ప్రమాదంలో పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని వారు స్పష్టం చేశారు. అలాగే చెరువుల సుందరీకరణ పనులను మేము స్వాగతిస్తున్నాము కానీ పట్టాలు కలిగిన రైతులు భూములు నష్టపోతున్న సందర్భంగా వారికి తగిన నష్టపరిహారం అందించలని ఆ తర్వాత పనులు



ప్రారంభిస్తే బాగుండేదని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్యనపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు దుర్గాప్రసాద్ రావు శంకర్ రెడ్డి విశాల్ సాగర్ క్రాంతి కుమార్ అశోక్, నల్లచెరువు రైతు కుటుంబాలు, వెంకట్రావు నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ నూతన ఎసిపిని కలిసిన తెలంగాణ దళిత సంక్షేమ సంఘం సభ్యులు

బాలానగర్, మే 13 (ప్రజా జ్యోతి) : బాలానగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసుగా బాధ్యతలు చేపట్టిన పింగళి నరేష్ రెడ్డిని మంగళవారం ఆయన కార్యాలయంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం సభ్యులు కలిసి శాలువా కప్పి డా.బి.ఆర్.అంబేద్కర్ కండువా వేసి బ్యాడ్జిని పెట్టి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆదిముళ్ల రాము నేతృత్వంలో సభ్యులు ఎసిపిని కలిసి సుమారు పదిహేను నిమిషాల పాటు దళిత సంఘాలు, దళిత జాతి అభివృద్ధి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్, తదితర దళిత అంశాలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత సంక్షేమ సంఘం సభ్యులు పలువురు మాట్లాడుతూ దళిత జాతి పట్ల కొత్తగా వచ్చిన ఎసిపి ఎంతో మంచి శ్రద్ధ చూపుతున్నారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసుల పరిష్కారం విషయంలో అధికారికి పూర్తిగా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం సలహాదారులు మదాసు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దీప్తి, మీడియా కో ఆర్డినేటర్లు చింతా నర్సింగ్ రావు, రవి స్టీవెన్సన్, సత్యనారాయణ, యాదగిరి, సింగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్, మహాధర్నాను జయప్రదం చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య**



యాచారం, మే 13 (ప్రజాజ్యోతి): కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు జరిపే గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య కోరారు. మంగళవారం కిషన్ పల్లిలో ఉపాధి హామీ కూలీల నిర్వహిస్తున్న పనుల్ని వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంజయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మార్పులు ఎన్నో తీసుకొచ్చి కూలీలను పనికి దూరం చేయడంతో పాటు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మే 20న జరిగే గ్రామీణ బంద్ లో, ఉపాధి హామీ పథకంలో తలెత్తుతున్న సమస్యల పరిష్కారం కోసం మే 30న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ం

## గాలివానకు బీజాపూర్ హైవేపై కూలిన మర్రిచెట్టు

చేవెళ్ల మే 13(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండలం పరిధిలోని మిర్జాగూడ, ఖానాపూర్ గ్రామాల మధ్యలో హైదరాబాద్-బీజాపూర్ ప్రధాన రహదారిపై మర్రిచెట్టు గాలివానకు విరిగిపడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.ఈ చెట్టు రోడ్డుపై పడడంతో పూర్తిగా ట్రాఫిక్ కిలోమీటర్ మేర స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్, స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని జేసీబీ సహాయంతో చెట్టును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## 20 తేదిన జరిగే దేశవ్యాప్తసమ్మె కోసం జోనల్ కమిషనర్ కు వినతి



శేరిలింగంపల్లి, మే 13 (ప్రజాజ్యోతి): దేశవ్యాప్త సమ్మె మే 20వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ సంఘం దేశంలో ఎన్నో పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్ట లను 29 చట్టాలను తీసేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకువస్తూ 74 లక్షల కోట్ల మంది మనోభావాలను దెబ్బతీస్తూ విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ సంస్థల మీద ఉన్న ప్రేమ కార్మికుల మీద లేదని బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈరోజు పని గంటలు పెంచుతూ ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా అధిక ధరలు విపరీతంగా పెంచుతూ కార్మికులకు పర్మనెంట్ అనేది లేకుండా ఈఎస్ఐపీఎఫ్ సక్రమంగా అమలు చేయకుండా ఇవన్నీటిపై మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులకు సబ్బులు నూనెలు చీపురుకట్టలు కనీస సౌకర్యాలు కల్పించాలని కార్మికులకు క్యాజువల్ సెలవులు వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మండల కార్యదర్శి టి రామకృష్ణ ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నాయకులు చందు యాదవ్ ,ఏఐటీయూసీ శేరిలింగంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు రాములు మున్సిపల్ సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొమ్ము పరమేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లో ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

**-సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ డిమాండ్**



హైదరాబాద్, మే 13 (ప్రజా జ్యోతి) : పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఎస్టీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్ బాగ్ లోని సేవాలాల్ సేన రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో గిరిజన ఉద్యోగులను తమకు రావాల్సిన ప్రమోషన్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్, జీత బత్యాలు పెంచమని అడగడంతో లంబడోళ్ళని కుల దూషణకు పాల్పడిన ఎండీ రమేష్ రెడ్డిపై జాతీయ ఎస్టి కమిషన్ న్యాఢిల్లీకి ఫిర్యాదు చేయగా ఈనెల 8వ తేదీన జరిగిన విచారణలో అట్రాసిటీ కేసు బుక్ చేయాలని ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ గృహ నిర్మాణ సంస్థ ఎస్టీ ఎంప్లాయిస్ వ్యవస్థాపక అధ్యక్షులు అజ్మీర రాందాస్ కు రావలసిన బకాయి డిఎ, ఐఆర్ ఇవ్వమని అడిగితే కక్షగట్టి ఏపీకి చెందిన ఉద్యోగి ఆర్.సి.కుమార్, అతని పీఏ దినకర్, ఎండీ రమేష్ రెడ్డి, సుప్రసన్న, తులసిదర్ రెడ్డి లు సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆరోపించారు. అయితే వీరిపై తాము కూడా ఈనెల 9న సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసినప్పటికీ అట్రాసిటీ నమోదు చేయడంలో పోలీసులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వీరితో అజ్మీర రాందాస్ కు ప్రాణహాని ఉందన్నారు. ఏం జరిగినా వారే బాధ్యత వహించాలన్నారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కారం అవ్వకపోతే పోతే రాష్ట్రంలో ఉన్న సేవాలాల్ సేన సైనికులు, బంజారా సంఘాలు, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు అందరూ ఏకమై తెలంగాణ పోలీస్ గృహ నిర్మాణ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. త్వరలో గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు.

## బస్తీలో ని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా ఎమ్మెల్యే శ్రీ గణేష్.

సికింద్రాబాద్ /కంటోన్మెంట్ మే 13 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 7వ వార్డు పెద్ద కమేల బస్తీలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే శ్రీ గణేష్ బస్తీ బాట కార్యక్రమాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా బస్తీ ప్రజలు ఆయనతో మాట్లాడుతు బస్తీలో కమ్యూనిటీ హాల్ లేక నిరుపేదలు ఫంక్షన్ చేసుకుందామన్న లక్షల్లో వెచ్చిస్తు ఆర్థికంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు .కమ్యూనిటీ హాల్ ను మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ గా నిర్మించి అందరికీ అందుబాటులోకి తేవాలని తెలిపారు. ముఖ్యంగా రేషన్ దుకాణం అందుబాటులో లేక తిరుమలగిరి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు లేక కాలనీలోని కొన్ని ఏరియాలలో చీకట్లో ఉన్నాయని తెలిపారు.కాలనీలో పైప్ లైన్లు కూడా లేక మంచినీటి సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు.బస్తీలో అంగన్వాడి సెంటర్ లేక గర్భిణిలు,చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బస్తి వాసులతో మాట్లాడుతు బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అడిగిమరీ కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నాని తెలిపారు.అదేవిధంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, మురికి కాలువల సమస్యల పరిష్కారానికి కంటోన్మెంట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.ఎమ్మెల్యే వెంట బస్తివాసులు ఎం కృష్ణ,కిరణ్ కుమార్,పి వాసు,లక్ష్మీపతి,మహిళ అధ్యక్షురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ఎస్ యువ నాయకుని జన్మదిన వేడుకలు



**రాయికోడ్ మే 13 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ యువ నాయకుడు నడిమిదొడ్డి రాజ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వీధి వీధినా పలువురు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి యువ నాయకునికి శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవలో మమేకమవుతూ చేతోడు వాదోడుగా ఉంటున్న యువ నాయకుడు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో వరం మాజీ వైస్ ప్రెసిడెంట్ తుకారం, సంగమేశ్వర్, అంజయ్య, రాము, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర సెంటర్ ఫర్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ 25వ వార్షికోత్సవం



**కూకట్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన ఉత్తర సెంటర్ ఫర్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ 25వ వార్షికోత్సవం కార్యక్రమం ఫౌండర్ గీత గణేషన్ రవీంద్ర భారతి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్ సేవా ట్రస్ట్ వారికి స్పాన్సర్ తో పాటుగా వాలంటీర్ గాను సేవ చేసుకునే అవకాశం ఇచ్చినందుకు వారికి ట్రస్టు తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఈ జనరేషన్ వారు మన భారత సంస్కృతిని మర్చిపోతున్న తరుణంలో ఫౌండర్ గీతా గణేశన్ పిల్లలకు భారత సంస్కృతి భరత నాట్యం నేర్పించడం చాలా మంచి విషయం. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రోత్సహించడం చాలా గర్వకారణం. వీళ్ళందరికీ ట్రస్ట్ తరపున నమస్కారములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సముద్రాల వేణుగోపాల చారి, సినీ యాక్టర్స్ తనికెళ్ల భరణి, వినయ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు వేముల రాకేష్, మాధవరావు ,కొండపల్లి రాకేష్, హరి కురునాథ్, శివరాజు, సుజాత, ప్రసన్న, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ ఫెన్సింగ్ కూల్చివేత

**మొయినాబాద్ మే 13:(ప్రజా జ్యోతి ) :** మొయినాబాద్ మండల పరిధిలోని తొల్కట్ట గ్రామ పరిధిలోని సర్వే నెం 107 విస్తీర్ణం 200 ఎకరాల చుట్టూ వేస్తున్న అక్రమ ఫెన్సింగ్ ను మొయినాబాద్ రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు గిర్దవర్ రాజేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది జేసీబీ సహాయంతో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఫెన్సింగ్ ను కూల్చివేశారు. అనంతరం ఇట్టి భూమిలో ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేసారు.ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, బాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు గిర్దవర్ రాజేష్, రెవెన్యూ సిబ్బంది భాస్కర్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి లో ఇద్దరు అదృశ్యం.





**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .మే .13 .(ప్రజా జ్యోతి ) :** భార్యతో గొడవ పడిన భర్త కనిపించకుండా పోయిన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం బోయినపల్లి చిన్న తోకట్ట కు చేందిన ఆశాది సబితా భర్త చనిపోవడం తో ఇదే ప్రాంతానికి చెందిన ఎండీ షరీఫ్ పరిచయం ఏర్పడింది ఈ క్రమం లో ఆశాది సబితా ఎండీ షరీఫ్ 2023లో సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో వివాహం చేసుకున్నాబు , .వీరి వివాహం ఇరు కుటుంబాలకు ఇష్టం లేకపోవడంతో బోయినపల్లి చిన్న తోకటాలో ఇల్లు కిరాయికి తీసుకొని జీవనం సాగిస్తున్నారు .ఇంటి తాళాల విషయంలో ఇరువురి మధ్య చిన్న వాదన జరిగిందని మూడురోజుల క్రితం ఎండీ షరీఫ్ భార్య ను తన స్కూటీపై తాను పనిచేసే హల్దిరామ్స్ షాప్ దగ్గర దింపి వెళ్ళాడు, మధ్యాహ్నం12.30గంటలకు ఇంటికి తిరిగి వచ్చే సరికి, తన భర్త బట్టలు,అతని వస్తువులు,ఆమె వెండిపట్టీలు నెల జీతం12వేలు కనిపించకుండా పోయయని,భార్య గ్రహించింది. అన్ని చోట్ల వెతికినా అతని ఆచూకీ లభించక పోవడంతో మూడు రోజులుగా వేచిచూసిన భార్య బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది .బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు...

**యువతి అదృశ్యం.**

ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన మానసిక స్థితి సరిగ్గా లేని ఏటిగడ్డ కృష్ణమ్మ అనే మహిళ అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ బోయిన్పల్లి లోని అబ్బాస్ రెసిడెన్సీలో వాచ్మన్గా పనిచేస్తున్న ఏటిగడ్డ మణియం సోదరికి మతిస్థిమితం సరిగా లేదు రెండు రోజుల క్రితం ఇంటి నుండి ,బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు ఇంటికి తిరిగి వస్తుంది అని ఎదురుచూసిన వారికి ఆమె ఇంతకీ తిరిగి రాకపోవడంతో తెలిసిన వారు,బంధువుల ఇండ్లలో వెతికిన ఆమె ఆచూకీ లభించలేదు దీంతో కుటుంభం సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్ లో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు



**రాజేంద్రనగర్, మే 13 (ప్రజా జ్యోతి) :** గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా గంజాయి సప్లై చేస్తూ విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు ఒక్కసారిగా దాడి చేసి అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే ఫ్లైఓవర్ పిల్లర్ నెంబర్ 240 చోటుచేసుకుంది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ సూపర్డెంట్ శంషాబాద్ కృష్ణప్రియ సూచన మేరకు అసిస్టెంట్ ప్రొఫెషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ లోని పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 240 వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తూ విక్రయిస్తున్నారని పక్క సంవత్సరం రావడానికి ఒక్కసారిగా శంషాబాద్ ఎక్సైజ్ సీఐ దేవేందర్ రావు తో కలిసి దాడులు నిర్వహించి అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సందీప్ కుమార్ జైల్లో అదుపులోకి, అతని వద్ద నుండి 11,825 కిలోల డ్రై గంజాయి, మొబైల్ ఫోన్లను స్వాధీనం తీసుకున్నారు. నిందితుల్ని పూర్తిస్థాయిలో విచారించగా ఒరిస్సా రాష్ట్రం గజపతి జిల్లా కు చెందిన సందీప్ కుమార్ జైన, ఒరిస్సా నుండి డ్రై గంజాయిని అక్రమ రవాణా చేసి రాజేంద్రనగర్, చింతల్ మెట్, అరాంఘర్ ప్రాంతాల్లో సరఫరా చేస్తూ విక్రయిస్తున్నట్లు నిందితుడు తెలిపారు. నిందితుడుపై ఎన్డి పీఎస్ చట్టం 1985 సెక్షన్ కింద కేసు నమోదు చేసి నిందితుల్ని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దేవేందర్ రావు, ఎస్సైలు హరికృష్ణ, రాఘవేందర్, విష్ణుమూర్తి, కానిస్టేబుల్ లు లో లింగం, సిద్దయ్య, హరీష్ రెడ్డి, హరికాంత్ రెడ్డి, నగేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో సీఎంఈ

**సోమాజిగుడా,మే13(ప్రజాజ్యోతి) :** తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లకు తలసేమియా సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ, నిర్వహణతో పాటు నివారణలో తాజా పరిణామాలపై శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా నిరంతర వైద్య విద్య కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బానోత్ సత్యవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బానోత్ సత్యవతి మాట్లాడుతూ అట్టడుగు స్థాయిలో జన్యు రుగ్మతలకు సంబంధించి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో నిరంతర వైద్య శిక్షణ కీలక పాత్రను పోషిస్తుందని అన్నారు. దీనిపైన మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సిఎంఈ లో "తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియా – రోగ నిర్ధారణ మరియు నిర్వహణ" అనే అంశంపై టి ఎస్ సి ఎస్ కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, టి ఎస్ సి ఎస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి రత్నవల్లి కోటపల్లి, టి ఎస్ సి ఎస్ వైద్య అధికారి డాక్టర్ కె సరోజ నేతృత్వంలో ప్యానెల్ చర్చ జరిగింది. హిమోగ్లోబినోపతి ఉన్న రోగులను గుర్తించడంలో క్లినికల్ ఛాలెంజెస్, ఈ రుగ్మతలకు సంబంధించి కేసు ఆధారిత దృశ్యాలను ఈ సమావేశంలో చర్చించారు. జన్యుపరమైన రక్త రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులకు ముందస్తు రోగ నిర్ధారణ మరియు మెరుగైన రోగి ఫలితాలను నిర్ధారించడానికి ఆరోగ్య సంరక్షణ నిపుణులలో సామర్థ్యాన్ని పెంపొందించడానికి టి ఎస్ సి ఎస్ యొక్క నిరంతర నిబద్ధతను ఈ చొరవ బలోపేతం చేస్తుందని అన్నారు.





## నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే13: నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సింగారం మలుపు దారి వద్ద రూ. 56 కోట్ల వ్యయం తో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ సమీకృత భవన నిర్మాణ పనులను మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ భవన నిర్మాణ పనులలో వేగం పెంచాలన్నారు. కలెక్టరేట్ భవన నిర్మాణ మ్యాప్ ను చూశారు. మ్యాప్ ప్రకారం ఇప్పటి వరకు ఏ పనులు ఏ ఏ దశల్లో కొనసాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏది ఏమైనా మరో 6 నెలలలోపు కలెక్టరేట్ పనులు పూర్తి కావాలని ఆమె అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బిఎస్ఈ రాజేందర్, డీఈ రాములు, ఏఈలు, టెక్నికల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## అలంపూర్ మున్సిపాలిటీకి 190 ఇండ్లు మంజూరు

**మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు**

అలంపూర్, మే,13(ప్రజా జ్యోతి) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపాలిటీకి 190 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర రావు ప్రజా జ్యోతికి తెలిపారు. పట్టణ పరిధిలోని 10 వార్డుల్లో వచ్చిన దరఖాస్తులను బట్టి అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి 300 మంది లబ్ధిదారుల జాబితా ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులు పంపిన జాబితా ప్రకారంగా వార్డు వారిగా వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. 300 మంది జాబితాలో వెరిఫికేషన్ తర్వాత ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.ఆ తర్వాత అర్హులైన 190 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరై ప్రొసీడింగ్ తో జాబితా వస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణం కొనసాగిస్తామన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో కురిసిన వర్షం

నాగర్ కర్నూల్, మే 13 ప్రజా జ్యోతి : నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి కురిసిన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. తిమాజీపేట్ 7.0, బిజినాపల్లి 2.8,తడూర్ 22.0, నాగర్కర్నూల్ 24.8,ఊర్కొండ 2.0,వెల్దండా 0.0, చారకొండ 2.0,వంగూరు 4.4,కల్వకుర్తి 1.8, తెల్కపల్లి 4.2,ఉప్పు నుంతల 0.0,అచంపేట్ 0.0, అమ్రాబాద్ 11.4,పద్ర4.4, బాల్మూర్ 8.4,లింగాల 1.0,పెద్ద కొత్తపల్లి 10.0,కొడేర్ 6.2,కొల్లాపూర్ 8.0,పెంట్ల వెల్లి 16.8 మిల్లీ మీటర్లు నమోదు ఐనట్లు అధికారులు తెలిపారు.



# మే 20 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



మొయినాబాద్ మే 13:(ప్రజా జ్యోతి ): తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ కి మే 20 దేశవ్యాప్త సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు, కార్మికుల హక్కుల పై ప్రశ్నించే తత్వం పోయే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ఉన్నాయని అన్నారు. కాబట్టి దేశంలోని అన్ని కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు బ్యాంకు ఉద్యోగులు అందరూ ఉమ్మడిగా దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారని అన్నారు. దేశవ్యాప్త సమ్మెలు మొయినాబాద్ మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ప్రభుదాస్, మున్సిపల్ యూనియన్ సీనియర్ నాయకులు రత్నం, అంజయ్య, ప్రవీణ్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియా నిలిపివేత

- సరైన లబ్ధిదారులకు అందకపోవడంతో ఏఆర్ సేవా సమితి వారు అడ్డుకోవడం
- రాజకీయ నాయకుల అండదండలతో సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్న నాయకులు
- సరైన లబ్ధిదారులకు న్యాయం చేయాలంటూ ఏఆర్ సేవా సమితి వారు ప్రజల పక్షాన పోరాటం



గద్వాల (ప్రజా జ్యోతి) మే 13: జోగులంబ గద్వాల జిల్లా గద్వాల్ మండలం పూడూరు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నటువంటి ఆలోచనతో ప్రభుత్వం చేపట్టడం జరిగింది అయితే గ్రామంలో సరైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు రావడం లేదు మరియు గ్రామాల్లో ఉన్నటువంటి వారు రాజకీయ నాయకుల అండదండలతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొందరు వారికి ఎవరైతే అనుకూలంగా ఉన్నారో వారికి మాత్రమే ఇవ్వడం జరిగింది.మరియు అంత మాత్రమే కాకుండా మాజీ జెడ్పీటీసీ గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత నియోజకవర్గం సంబంధించిన వారు వారికి తగిన వారికి ఇండ్లు ఇవ్వడం జరిగింది. మరియు వార్ కు సంబంధించిన వాళ్ళు మాత్రమే ఇస్తే మిగతా ప్రజలు ఎక్కడికి పోవాలి అసలు ఎవరు లబ్ధిదారులు ఇంద్ర మహిళలకు ఎవరు లబ్ధిదారులు కారు అసలు ఈ ప్రభుత్వంలో నిరుపేదలైనటువంటి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి అన్నటువంటి ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతుంటే రాజకీయ అండదండలతో లబ్ధిదారులు అయినటువంటి వారు గ్రామాల్లో ఉన్నటువంటి నాయకులను మాకు ఇండ్లు ఎందుకు రాలేదు అని అడుగుతే నువ్వు ఎవరికి ఓటు వేశావ్ వారిని అడగండి అని బెదిరిస్తున్న నాయకులు ఇట్టి విషయం తెలుసుకున్న ఏఆర్ సేవా సమితి వారు అధికారులను నిలదీయడం జరిగింది మీరు ఎందుకు అర్హులైనటువంటి వారికి ఇండ్లు ఇవ్వడం లేదని అధికారులును ప్రశ్నించడం జరిగింది. అధికారులు అయినటువంటి వారు కూడా నాయకులకు తొత్తు పలుకుతున్నారు ఈ విధంగా జరుగు తుండడంతో ఏఆర్ సేవా సమితి వారు నిజమైనటువంటి లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇండ్లు ఇవ్వాలి ఎవరు లబ్ధిదారులనేది అధికారులు పరిశీలించి మరి రాయాలి అని చెప్పి అడ్డుకోవడం జరిగింది. అధికారులు కూడా ఈ గ్రామంలో ఎవరు లబ్ధిదారులు ఎవరు అనరులో అనేది పరిశీలించిన తర్వాతే ఇండ్లు మంజూరు చేస్తామని తెలపడం జరిగింది. నిరుపేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు రావాలి అన్నటువంటి విధంగా పోతున్నవారు ఏఆర్ సేవా సమితి అధ్యక్షుడుఎ,రాజు,బి, అశోక్,సెక్రటరీ బి ధరసింగ్,అడ్వైజర్ ఎ కుమార్,ప్రత్యేక అడ్వయిజర్ బుచ్చన్న,పి, విష్ణు,రవి.ఇటు విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి తీసుకుపోగా గ్రామ పెద్దలు అధికారులను పిలిపించి సమావేశం చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్నవారు యాకోబు, సుధాకర్,బీసన్న, కృష్ణారెడ్డి,తిరుపాలు, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

# సీబీఎస్ఈ పరీక్షల్లో... మాంటిస్సోరి పాఠశాల సాటిలేని విజయం

అలంపూర్, మే ,13(ప్రజా జ్యోతి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 2024%-%25 విద్యా సంవత్సరానికి సంబంధించిన సీబీఎస్ఈ బోర్డు పరీక్షల్లో విద్యార్థులు సాటి లేని విజయాన్ని అందుకున్నారు. అసాధారణ ఫలితాలను సాధించి, విద్యా రంగంలో సాటిలేని విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ...ఈ సంవత్సరం పరీక్షలు రాసిన మొత్తం 333 మంది విద్యార్థులూ 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 319 విద్యార్థులు (95.50 శాతం) సాధించడం ఎంతో సంతోషదాయకం అని తెలిపారు. సందీప్ రెడ్డి 488/500 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం, సాయి అహల్య 484/500 మార్కులతో ద్వితీయ స్థానం, కార్తిక్ యాదవ్ 480/500 మార్కులతో తృతీయ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. 450/500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య ఏకంగా 37గా ఉండడం పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోందన్నారు. విద్యాబోధన మరియు ఫలితాలలో 1998 సంవత్సరం నుండి మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో మాంటి స్సోరి పాఠశాల ప్రతిష్ఠాత్మక స్థానం ఆక్రమిస్తోందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.యన్.వి.రవి ప్రకాశ్ మాట్లాడుతూ సీబీఎస్ఈ తో పాటు ఎస్ ఎస్సి పరీక్షలలోను మాంటిస్సోరి విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించడం గర్వకారణం అని కొనియాడారు. పరీక్ష ఫలితాల్లో ఉన్నత విజయాలు సాధించిన విద్యార్థులకు, బోధించిన ఉపాధ్యాయులకు, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# నిరుద్యోగ అభ్యర్థులకు ప్రైవేట్ రంగ సంస్థలో ఉద్యోగ మేళ

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 13:** నిరుద్యోగ అభ్యర్థులకు నిర్మల ఆర్గనైజేషన్ 8 ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు మహబూబ్ నగర్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మైత్రి ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ అవకాశాల్లో విద్యార్థులకు ఎస్ఎస్సి పాస్ అయిన అభ్యర్థులు ఇంటర్ విద్యార్థులు ఐటిఐ డిగ్రీ ఫార్మసీ ఉత్తీరులైన విద్యార్థులకు అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయస్సు ఉన్నవారికి ఈ ఉద్యోగ అవకాశంలో అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు. గురువారం రోజు 15:05:2025 నాడు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు బయోడేటా పారంతో రాగలరని వారు తెలిపారు. ఈ ఉద్యోగ మేళ స్థలం రెడ్ బకెట్ బిర్యానీ. మన్నన్ ట్రేడర్స్ బిల్డింగ్, నియర్ పద్మావతి కాలిని నందు కలదు ఈ ఉద్యోగ అవకాశంలో పొందినటువంటి అభ్యర్థులకు వివిధ పోస్టులను బట్టి నెలకు10.000 నుండి 20వేల వరకు జీతం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. వివరాల కోసం సంప్రదించవలసిన నెంబర్లు 99 48 5688 30. 944 11 20 364 నెంబర్లను సంప్రదించవలసిందిగా వారు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 13:** ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. మంగళవారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం నుండి ఇందిరమ్మ ఇండ్ల రాజీవ్ యువ వికాసం పథకంపై ఎం ఎస్ ఓలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన వేబెక్స్ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో శాంక్షన్ అయిన వారికి బేస్మెంట్ లెవల్ నిర్మాణం పూర్తి అని స్పెషల్ ఆఫీసర్లను మున్సిపల్ కమిషనర్లను ఎంపీడీవోలని అడిగి తెలుసుకున్నారు. అప్లికేషన్ లెవెల్ లో ఉన్నవి క్షుణ్ణంగా పరిశీలించాలని రేషన్ కార్డు లేనివి ఒక కుటుంబానికి ఒకటి కంటే ఎక్కువ శాంక్షన్ అయినటువంటి వాటిని తీసివేయాలని రెండో విడత అప్లికేషన్ జిల్లా ఇన్చార్జి మంత్రి అప్రూవ్ చేసిన వాటిని పోసిడింగ్స్ ఇచ్చి శాంక్షన్ చేస్తామని వర్షాకాలం రాకముందే ఇంటి నిర్మాణం చేపట్టేలా చూడాలని గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలని వారు తెలిపారు. శుక్రవారం వరకు రెడ్ ఫ్లాగ్ ఉన్న అప్లికేషన్ను శుక్రవారం లోపు మళ్లీ పరిశీలించి అప్రూవల్ కోసం పంపించాలని ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు నిరాకరిస్తే వారి నుండి లెటర్ ను రాయించి తీసుకొని రద్దు చేయాలని వారు తెలిపారు. మెటీరియల్ చార్జెస్ మేస్త్రికి ఇవ్వాల్సిన డబ్బులను కూడా పరిశీలించాలని వారు తెలిపారు. ఇసుక పంపిణీ గురించి సంబంధిత తాసిల్దార్లను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



# వేసవి క్రికెట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**నాగర్ కర్నూల్, మే 13 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఏ బి సి మైదానంలో నెలరోజుల పాటు నిర్వహించనున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యం.రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఈ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకొని క్రికెట్ రంగంలో రాణించాలని వారు కోరారు. జిల్లాలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలకు శిక్షణ ఇన్చార్జీలు గా మొహమ్మద్ మోసిన్,సతీష్ లు ఉంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలన్న సంకల్పంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించి క్రికెట్ రంగంలో నిష్ణా తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేసవి క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాలకు అనూహ్య స్పందన వస్తుందని,యువకులు తమ పేర్లను నమోదు చేసుకొని శిక్షణకు %శ్రీ%అభినందనీయమన్నారు. జిల్లా కేంద్రంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని




క్రికెట్ క్రీడా పట్ల మెలుకువలు నేర్చుకోవాలని వారు అన్నారు. సురేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రతి జిల్లా నుంచిఈ నెల15 న నాగర్ కర్నూల్ జిల్లా అండర్ 19 అండర్ 23 జట్లను ఎంపిక చేసి లీగ్ మ్యాచ్ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఐదు జిల్లాలలోని జట్ల నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు కోసం ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందే క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి.**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 13:** రాజీవ్ యువ వికాసం కింద ఇచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అసలైన లబ్ధిదారులు ఎవరనేది సీగ్రేగేట్ చేసి గుర్తించాలని అప్లికేషన్ సరిగా ఉంటే సిబిల్ స్కోర్ వివరాలను పరిశీలించేందుకు బ్యాంక్ మేనేజర్లకు ఎన్ని అప్లికేషన్లను పంపించారని అడిగి తెలుసుకున్నారు సిబిల్ స్కోర్ కోసం పంపించిన వాటిని బ్యాంకాక్లతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకోవాలని అసలైన లబ్ధిదారులు ఎంపిక చేసేందుకు ప్రజా ప్రతినిధులు అప్లికేషన్లను వారితో కలిసి వెరిఫై చేయాలని లబ్ధిదారులకు లోన్ శాంక్షన్ కొరకు నాన్ ఆపరేటివ్ బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలని వారు తెలిపారు. 50వేల యూనిట్ కోసం కొన్ని దరఖాస్తులు వచ్చాయని వాటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించి గ్రౌండింగ్ చేసి అప్రూవల్ పంపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల




అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్. జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి. డి ఆర్ డి ఓ నర్సింలు. హౌసింగ్ పీడీ భాస్కర్. జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి. జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్. మండల స్పెషల్ అధికారులు. మున్సిపల్ కమిషనర్లు. ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలే అత్యంత కీలకం

**నాగర్ కర్నూల్, మే 13 ప్రజా జ్యోతి :** ప్రభావవంతమైన విద్యావ్యవస్థను అమలు చేసేందుకు ప్రభావవంతమైన మూలస్తంబాలు ఉపాధ్యాయులేనని,ఉపాధ్యాయులు సరైన నైపుణ్యాలు,వనరులతో సన్నద్ధమైనప్పుడే, తరగతి గది వాతావరణాన్ని సరిగ్గా ఏర్పాటు చేయడమే కాకుండా,విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నిరంతరం బోధన పద్ధతులు కొనసాగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం తెలకపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన మొదటి విడత ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు,మెళకువలను అందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఎంతో మేలు చేస్తుందని శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభ మెరుగుపడుతుందని,ముఖ్యంగా తరగతి గదిలో విద్యార్థుల ఏకాగ్రత,పాఠ్యాంశాలపై శ్రద్ధ పెట్టేలా సులభతరంగా ఆధునిక పద్ధతుల్లో బోధించేందుకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. శిక్షణ



తరగతులు మే 31 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. శిక్షణా తరగతులలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో విద్యార్థులు చర్చించి, అమలు చేసేందుకు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి,విద్యార్థుల గణిత సామర్థ్యాల పెంపుపై గణిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అనంతరం పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి రోజువారిగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య ,శిక్షణా కేంద్రం ఇన్చార్జి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,జిల్లాస్థాయి శిక్షణను అందించే ఆర్పిలు శ్రీకాంత్,శ్రీనివాసులు,హరికృష్ణ ప్రసాద్,జంగయ్య గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నర్సులకు ఘన సన్మానం

**నాగర్ కర్నూల్, మే 13 ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలోనర్సులకు శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు మాట్లాడుతూ వైద్య వృత్తిలో వైద్యుల తదుపరి నర్సుల సేవలు శ్లాగనీయమన్నారు.నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రతిరోజు 1200 మంది పైగా ఔట్ పేషెంట్లకు వైద్యులు, నర్సులు ప్రత్యేక ఆరోగ్య సేవలను నిత్య మందిస్తున్నారని, ప్రతి నెల 480 పైగా గర్భిణీలకు ఆసుపత్రిలో ప్రసవాలు, ఇతర ప్రసవ సేవలు చేస్తున్నారని, అత్యవసర ప్రసవాలు, గుర్తింపబడిన ఆర్థోపెడిక్, సాధారణ, కుటుంబ నియంత్రణ, ఇతర ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. నర్సులు నర్సింగ్ అధికారుల ఆరోగ్య సేవలు మరువలేరని,వారి సేవలు ఎంతో అవసరమని అన్నారు.లేబర్ రూమ్, ఐసియు, క్యాజు వాలిటీ, సర్జికల్, జనరల్,పోస్ట్ ఆపరేటివ్, ఇతర విభాగాల నర్సులను క్లాస్మేట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి శంకర్ నాయక్, డాక్టర్ రోహిత్, డాక్టర్ పి.లక్ష్మణ్, క్లాస్మేట్ క్లబ్ సభ్యులు రామచందర్, డెస్కఇంచార్జ టి.యాదగిరి సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు..

### సాయి బాలాజీ రైస్ మిల్లు తనిఖీ..

**నర్వ మే 13 ప్రజా జ్యోతి :** తరుగు పేరుతో మోసం...భారీగా ధాన్యం కోత తో మోసపోతున్న రైతన్న...అని సోమవారం ప్రచురితమైన వార్తకు జిల్లా అధికారులు స్పందించారు.ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో మిల్లర్లు చేస్తున్న మోసాన్ని అధికారులు పరిశీలన చేశారు.మిల్లు దగ్గరకు చేరుకొని ధాన్యం కాంటాని,నిలువ చేసిన ధాన్యం తో పాటు పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం కొనుగోళ్లు చేయాలని,రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు నిబంధనలు లు అధిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.సాయి బాలాజీ పారా బాయిల్డ్ మిల్లులో చేస్తున్న కొనుగోళ్లను,ధ్యానం నిలువను, రైతులకు సంబందించిన ధాన్యం విక్రయించిన బిల్లుల్లను పరిశీలించామని, విచారణ నివేదికలు పై అధికారులకు నివేదిస్తామన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకున్న మారుతి కిరణ్ బూనేటి

**పరిగి, మే 13: (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం రాకంచెర్ల గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో



భాగంగా మంగళవారం శ్రీ యోగానంద లక్ష్మి నరసింహా స్వామి వారిని బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, శేరి రాంరెడ్డి, రాజు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు మాణిక్యం, బిజేవైయం పరిగి అసెంబ్లీ కో కన్వీనర్ మనోహర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, మండల బిజెపి నాయకులు ప్రకాష్, రవి, మల్లేష్, రామచంద్రయ్య, శేఖర్, నరసింహులు,శివ, శ్రీశైలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వైకల్యం గల వారిపట్ల సహృద్భావంతో మెలగాలి

**నాగర్ కర్నూల్, మే 13 ప్రజా జ్యోతి :** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ గారి ఆదేశాల మేరకు మంగళవారం శాయిన్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఏసిపి శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగలేట్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వైఫల్యం చెందిన వ్యక్తుల పట్ల సహృద్భావంతో మెలిగి వారికి అన్ని రకాలుగా సహాయపడాలి అన్నారు.మన భారతదేశంలో వికలాంగుల హక్కుల చట్టం 2016 ను భారత పార్లమెంట్ ఆమోదించిదని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టంలోని అన్ని హక్కులను అమలు చేయడం వారి బాధ్యత అని అన్నారు.వ్యక్తిగత హోదా గౌరవం స్వేచ్ఛ సొంత నిర్ణయాలు కల్పించడానికి ఎలాంటి వివక్ష చూపరాదని,వ్యక్తులలో ఉండే తేడాలను వైకల్యాన్ని మనుషుల మధ్య ఉన్న తేడా మానవతాపరంగా ఉండే వైవిధ్యంలో భాగంగా చూసి అంగీకరించి గౌరవించాలని అన్నారు.వైకల్యంగల వ్యక్తులను హింసించినా, క్రూరంగా ప్రవర్తించినా,అసహ్యంగా మాట్లాడినా, అగౌరవపరిచినా జైలు శిక్ష ఉంటుందని,ప్రకృతి వైపరీత్యాల నుండి ఇతర అనుకోని ప్రమాదాల నుండి వైకల్యం గల వ్యక్తులకు ఇతర




వ్యక్తులతో సమానంగా రక్షణ భద్రత కల్పించాలని,వారికి ఓటు హక్కు ఉంటుంది,వారికి సంతాన ఉత్పత్తి కుటుంబ నియంత్రణ విషయంలో తగిన సమాచారంపై అవగాహన కల్పించాలన్నారు. వికలాంగులు తమ సమస్యల గురించి ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి వినియోగించుకోవాలని,ఇతర సమస్యలు, సందేహాలు ఉన్నా ఉచిత న్యాయ సలహాలు, సూచనల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీదేవి,ఏఈఓ ఫరిద్, మాజీ సర్పంచ్ అవంతి, గ్రామస్తులు,పాత్రికేయులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కొరకుభారీగా నిధులు మంజూరుచేసిన. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కృషివలన గ్రామాల అభివృద్ధి





**మోమిన్ పేట్. మే 13 ప్రజా జ్యోతి:** గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మోమిన్ పేట మండలంలో 10 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు గావించారు.ఈ సందర్భంగా రాళ్ళ గుడుపల్లి నుండి గుట్టమిది తాండా వరకు 2.40 కోట్లతో విలువ గల గిరిజన అభివృద్ధి ప్రత్యేక నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, ఉపాధి హామీ పథకం కింద రాళ్ళ గుడుపల్లి లో 15 లక్షల వ్యయంతో, లచ్చ నాయక్ తాండా లో 20 లక్షల సీసీ రోడ్డు, మోమిన్ పేట్ లో 1.05 కోట్లతో సీసీ రోడ్డులను స్పీకర్ ప్రారంభించారు. అదేవిధంగా మోమిన్ పేట్ లో ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణానికి భూమి పూజ, బిక్కరెడ్డి గూడెంకు 3 కోట్ల వ్యయంతో చేపట్టే బీటీ రోడ్డు, మల్లారెడ్డి గూడెం మొండి కట్ట వాడుక చెరువుకు 16.85 లక్షల వ్యయంతో చేపట్టే మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. వేల్చాల్ లో 55 లక్షలు, దుర్గం చెరువులో 50 లక్షలు, మొరంగపల్లి లో 45 లక్షలుఇజ్రా చిట్టెంపల్లి లో 30 లక్షలు, కేసారం లో 30 లక్షలు, ఎన్కేపల్లి లో 45 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లకు స్పీకర్ ప్రారంభోత్సవాలు గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ నమూనా భవనాన్ని అతి తొందరలో పూర్తి చేయాలని సంబంధిత డీఈని స్పీకర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. వెల్చాల్ గ్రామంలో రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా పై మహిళలతో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, దీని ద్వారా యువత ఉపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలని స్పీకర్ సూచించారు. ఈ కార్య క్రమంలో మర్పల్లి మార్కెట్ చైర్మన్ మహేందర్ రెడ్డి. సీనియర్ నాయకుడు నరువతం రెడ్డి పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ విజయ లక్ష్మి, హౌసింగ్ డీఈ,ఇఇ సయ్యద్ సాజిద్, శిరాజుద్దీన్, సురేందర్ సిరాజుద్దీన్ సుభాష్ వేమారెడ్డి బాబు నర్సింలు వినోద్ ఓం ప్రకాష్ మరియు స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## కోటి రూపాయలతో నిర్మించిన అక్కరకురాని గోదాం

**తాండూర్ మే 13 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ శివారులో నిర్మించిన గిడ్డంగి( గోదాం )ను ప్రారంభించిన నాటినుండి తాళం వేసి ఉంచడంతో ఏ ఒక్క రైతుకు కూడా ఉపయోగకరంగా లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం రైతులందరూ కూడా వరి ధాన్యమును అత్యధికంగా పండించారు. దీంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు ఆరబెట్టిన వరి ధాన్యం గింజలు అనుకొని పరిస్థితిలో వర్షం కురవడంతో అవి నాని ముద్ద అవుతున్నాయి. రైతుల వద్ద కొనుగోలు చేయడం కోసం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఆరబెట్టిన ధాన్యాన్ని సైతం సమయానికి కొనుగోలు చేయకపోవడంతో రైతులపైనే భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో చెమటోడ్చి పండించిన పంటను నూర్పిడి చేసిన రోడ్ల పైన పొలాల వద్ద ఆరబెట్టి కొనుగోలు కేంద్రంలో విక్రయిద్దాం అనుకుంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదని అంటున్నారు. 2000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గిడ్డంగి ఉన్నప్పటికీ అక్కడ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు పండించిన ధాన్యం నిలువ చేసుకోవడం కష్టంగా మారిందన్నారు. అల్లాపూర్ వద్ద నిర్మించిన గిడ్డంగిలో వరి ధాన్యం నిలువ చేసుకునే అవకాశం ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి గిడ్డంగి వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే ఆరబెట్టిన ధాన్యానికి భరోసా ఉంటుందని కోరుతున్నారు.

## ఈనెల 15 నుంచి బిఎంఆర్ క్రికెట్ పోటీలు

**తాండూర్ మే 13 ప్రజా జ్యోతి :** ఈ నెల 15 నుండి బిఎంఆర్ క్రికెట్ పోటీలు జరగనున్నట్లు చెంగోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గౌడి రాములు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు మండలం చెంగోల్ గ్రామానికి చెందిన 11 మంది క్రీడాకారులచే ప్రత్యేక ఆర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ఇట్టి క్రికెట్ పోటీలలో పాల్గొనాలనుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు రూ 1500 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇట్టి పోటీలలో పాల్గొన్న టీములను బట్టి ఫైనల్ మ్యాచ్ ఎప్పుడు అనేది మానిటరింగ్ కమిటీ నిర్ణయించడం జరుగుతుందన్నారు. రూ 1500 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే ఈ పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని చెప్పారు. క్రికెట్ పోటీలలో పాల్గొన్న గ్రామీణ క్రీడాకారులు ఫైనల్ మ్యాచ్ కు చేరుకుని విజేతలుగా నిలిచిన జట్ల లో విన్నర్ జట్టుకు రూ 30 వేల రూపాయల నగదు, రన్నర్ జట్టుకు రూ 15 వేల రూపాయల నగదు బహుమతి అందజేస్తామన్నారు. ఇట్టి పోటీలలో పాల్గొనే క్రీడాకారులు అందరు కూడా సహకరించే విధంగా ఉండాలని కోరారు.



## భూ భారతి సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ధారూర్ మే13(ప్రజా జ్యోతి) :** భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,అన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని దోర్నాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కుమ్మరపల్లి,గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి సదస్సును వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర,సందర్శించారు. ఈ సదస్సులలో కోట్ పల్లి తహసీల్దార్ శ్రీనివాస్,ధారూర్ తహసీల్దార్ సాజిదాబేగం,డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. - భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో 35 ఫిర్యాదులు. మండల పరిధిలోని దోర్నాల్, కుమ్మర్ పల్లి,గురుదొట్ల గ్రామాలలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 35 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సాజిదాబేగం తెలిపారు.



ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,బుధవారం మండల పరిధిలోని కేరెళ్లి,కుక్కింద, మున్నూరు గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ఆ గ్రామాల ప్రజలు భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## పలు గ్రామాలను సందర్శించిన తహశీల్దార్ వెంకటేష్




**బషీరాబాద్ మే 13 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలను మంగళవారం రోజు తహశీల్దార్ వెంకటేష్ అల్లాపూర్ గ్రామంలో నర్సరీ, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు బషీరాబాద్ మండలం కేంద్రంలో రేషన్ షాప్ 31 దుకాణంలో బియ్యం స్టాక్ రిజిస్టర్ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంలో తహశీల్దార్ మాట్లాడుతూ నర్సరీ మొక్కలను ఎండిపోకుండా ప్రతిరోజు నీటిని పట్టి మంచిగా పెరిగేటట్లు చూడాలని, పంచాయతీకి సంబంధించిన రికార్డ్స్ అన్ని సక్రమంగా ఉండాలి వేసవి కాలం కాబట్టి మంచినీటి సమస్య రాకుండా చూడాలని



అన్నారు. గ్రామంలో రోడ్లన్నీ శుభ్రంగా ఉండేటట్లు సెక్రెటరీ సూచించారు. బషీరాబాద్ మండల కేంద్రంలో రేషన్ షాప్ దుకాణంలో రిజిస్టర్లన్నీ సక్రమంగా ఉండాలి ఎటువంటి అవకతవకలు ఉండకూడదని నిరుపేదలకు సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని అన్నారు.

## నకిలీ ఐస్ క్రీమ్ లు తయారు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు.

**కుల్కచర్ల, మే 13, ప్రజా జ్యోతి:** నకిలీ ఐస్ క్రీమ్ లు తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం పక్కన ఓ అద్దె ఇంట్లో కొందుర్గు మండలానికి చెందిన అజీమ్ అనే వ్యక్తి బీహార్ కు చెందిన అనిల్, రాంపాల్ తో కలిసిందికాలం చెల్లిన రసాయనాలతో ఐస్ క్రీమ్ లు తయారుచేసి ఊరు రా తిరుగుతూ అమ్ముతున్నారనే సమాచారంతో అక్కడికి చేరుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని వారిని పోలీసులకు అప్పగించారు. ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల ప్రాణాలకు ముఖ్యంగా చిన్న పిల్లల ప్రాణాలకు హాని కలిగించే హానికర రసాయనాలు, కలర్స్ తో ఐస్ క్రీమ్ తయారీ చేస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు





## వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

**ధారూర్ మే 13(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మండల పరిధిలోని గట్టె పల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన ధాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంట్ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ ఇప్పటివరకు 17,459.920 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసి రైతులకు సుమారుగా రూపాయలు 18 కోట్లు చెల్లించినట్లు తెలిపారు కొనుగోలు చేసిన వరి దాన్యమును రైస్ మిల్స్ పంపినట్లు తెలిపారు ఇట్టి తనిఖీల లో డిఎస్ఓ వి మోహన్ బాబు,డిటిసిఎస్ శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# అందోలులో మొదలైన వార్షిక బ్రహ్మోత్సవాలు

**అందోలు, (ప్రజా జ్యోతి):** అందోలు (పూర్వపు ఆండాలు పురం) లో కొలువైయున్న శ్రీ భునిలా సమేత రంగనాథ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా మొదలైనాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ వేడుక సందర్భంగా 1116 మందితో ఆలయ ప్రాంగణంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. హనుమంతునికి అభిషేకం చందనోత్సవ పూజ నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం నిర్వహించిన యాగశాల ప్రవేశ వేడుకను తిలకించడానికి గ్రామస్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

**నేడే సంతాన ప్రాప్తిగా ప్రసిద్ధి చెందిన గరుడ ప్రసాద పంపిణీ**

రంగనాథ స్వామి ఆలయంలో రెండవ రోజు నిర్వహించే గరుడ గంగా ప్రసాద పంపిణీ నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. గరుడ ప్రసాదం స్వీకరించడం ద్వారా సంతాన లేమితో బాధపడుతున్న దంపతులకు సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల అపార నమ్మకం. ఇక్కడ పంపిణీ చేసే గరుడ గంగా ప్రసాదం ఎంతో ప్రాశస్తి పొందింది. గరుడ గంగా ప్రసాదం పొందాలనుకునే దంపతులు జంటగా వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదం అందుకోవాలని ఆలయ పూజారి సూచించారు. ఈనెల 16న భునీలా సమేత రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం, 19న జరిగే రథోత్సవ కార్యక్రమాలకు భక్తులు వేలాదిగా తరలిరావాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.

# డైరెక్టర్ గా నామినేషన్ వేసిన

**నంగునూరు (ప్రజా జ్యోతి ) :**నంగునూరు మండలం నుండి నర్మెట్ట గ్రామానికి చెందిన ముడికే పర్శా రాములు సిద్దిపేటలో గల యాదవ ఫంక్షన్ హాల్ కు నంగునూర్ మండలము నుండి మండల డైరెక్టర్ గా ఈరోజు యాదవ ఫంక్షన్ లో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ముడికె పర్శరాములు మాట్లాడుతూ ఈనెల 17న ఎలక్షన్లు నిర్వహిస్తున్నారు. మండలంలోని యాదవులందరూ కూడా తనకు ఓటు వేసి సపోర్ట్ చేయాలన్నారు. మండల యాదవులకు నా వంతు బాధ్యత నెరవేరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెంబర్తి మల్లేశం పాల్గొన్నారు.

లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

**నంగునూరు( ప్రజా జ్యోతి ):** నంగునూరు మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ దేవికి దేవి, ఇందిరమ్మ హౌసింగ్ డిప్యూటీ ఈఈ శంకర్ లతో కలిసి అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లకు చెందిన రికార్డులను పరిశీలించారు. నంగునూరు మండల వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం కింద ఎన్ని దరఖాస్తులు స్వీకరించారని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. తనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. . కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మప్ప, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ మౌనిక అగ్రికల్చర్ ఆఫీసర్ గీత, ఎంపీ ఓ ప్రభాకర్ రావు ఏపీఎం మైపాల్ పాల్గొన్నారు.



# ఆపదలో అండగా త్రిషా దామోదర



**అందోలు, (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్తలకు రాజనరసింహ ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ చైర్మన్ త్రిషా దామోదర ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ కార్యకర్తలకు వారి కష్టసమయంలో అండగా నిలుస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి మండలం పెద్దగోపులారం గ్రామానికి చెందిన ఓ క్యాన్సర్ బాధితునికి మరియు అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న నరసమ్మకు మెరుగైన వైద్యం కోసం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా చెక్కుతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మనోధైర్యాన్ని అందించేందుకు లేఖను కూడా జత చేసి పంపారు. 'ప్రియమైన నర్సమ్మకు మీ త్రిషమ్మ వ్రాయునది మీ అనారోగ్యం గురించి తెలిసిన మరుక్షణం రాజనరసింహ ఫౌండేషన్ ద్వారా సహాయం అందించాలని నిర్ణయించుకున్నాను. మా తాతయ్య గారి స్మరణలో.. మా నాన్నగారి ఆశీర్వాదంతో.. ఫౌండేషన్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నాను. మీరు త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ మీ త్రిషమ్మ' అంటూ.. లేఖను ముగించారు.

వ్యక్తిగత కారణాలవల్ల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నా తానెప్పుడూ ఆందోల్ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానంటూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ధైర్యం చెబుతూ తమ నాయకురాలు ఆర్థిక సాయం అందజేయడం పట్ల యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తలు ఆపదలో ఉన్నారంటే చలించిపోయే తత్వం తమ నాయకురాలుదని అందుకు నిదర్శనమే అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయంతో పాటు మనోధైర్యం పెంపొందేలా స్వదస్తూరితో లేఖను రాసి పంపిందని యువజన కాంగ్రెస్ విభాగం తమ నాయకురాలి సేవా తత్పరతను సోషల్ మీడియా వేదికగా కొనియాడారు.

# వైభవంగా రేణుకా ఎల్లమ్మకు బోనాలు

**కొల్చారం (ప్రజాజ్యోతి):** ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాతకు అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగించారు. ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాతకు పసుపు కుంకుమ లతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలను ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకుని ప్రధాన విధుల గుండా ఊరేగించారు. కళ్యాణ మహోత్సవంలో నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి పిసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ లు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి పిసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఉదయం కుమ్మరి వారి నుండి ఏడంత్రాల బోనం, ఎర్కల వారినుండి ఎరుకల బుట్టి ని ఎదుర్కొచ్చారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను అయన అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాలనుండి విచ్చేసిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా



సన్మానించారు. ఉత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి గౌడ్,మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణ గౌడ్, రామకృష్ణగౌడ్,శివ కుమార్ గౌడ్ , రామ గౌడ్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిరణ్ గౌడ్,వెంకట్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్,రామా గౌడ్, పాపా గౌడ్,లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్,గణేష్ గౌడ్, నారగౌడ్,శేఖర్ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, ప్రతాప్ కుమార్ గౌడ్,క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సజయ్ గౌడ్, గ్రామపెద్దలు

**జూలకంటి సంగమేశ్వర్,**

ప్రభాకర్,దేవన గారి శేఖర్,సొసైటీ చైర్మన్ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ లు చిన్న రాములు, వై కృష్ణ తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ట్రేడింగ్‌తో కోట్లు కొల్లగొడుతున్నారు..!

సైబర్ నేరగాళ్లు ట్రేడింగ్ ఫ్రాడ్‌కు పాల్పడుతూ కోట్లు కొల్లగొడుతున్నారు. ఒక్క కమిషనరేట్ పరిధిలోనే రోజుకు కోటి, రెండు కోట్లు.. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా రూ.5 కోట్ల వరకు కేవలం ట్రేడింగ్‌కు సంబంధించి మోసాలకు పాల్పడుతున్నారు. అయితే మోసపోతున్నవారిలో బాగా చదువుకున్నవారే అధికంగా ఉండడం గమనార్హం. ఒక బ్రోకరేజ్ సంస్థ తరపున డీమాట్ ఖాతా తెరిచి, స్టాక్స్ ట్రేడింగ్ చేస్తున్నారంటే ఒకే ఖాతా నుంచి లావాదేవీలు జరగాలి. కానీ బాగా చదువుకున్న వాళ్లు కనీసం ఈ విషయాన్ని కూడా గుర్తు పట్టడం లేదు. సైబర్‌నేరగాళ్లు.. తమ సొంత యాప్‌లు, వెబ్‌సైట్లలో లాగిన్ ఐడీలు ఇచ్చి అందులో నుంచే స్టాక్స్ కొనిపిస్తున్నారు. ఆయా వెబ్‌సైట్లు, యాప్‌ల్లో నుం చి కాకుండా యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్ ల ద్వారా ఎప్పటికప్పుడు బ్యాంకు ఖాతాలను బాధితులకు పంపిస్తూ ఆయా ఖాతా ల్లో డబ్బులు డిపాజిట్ చేయాలని సూచన లు చేస్తున్నారు. ఇక్కడే బాధితులు ఎందుకు వివిధ ఖాతాలు ఇస్తున్నారని అనుమానించి ఆరా తీస్తే అది మోసమని తేలేది.. కానీ బాధితులు ఎవరు కూడా ఆ పని చేయకుండా నిండా మునుగుతున్నారు. ఒక్క రోజులోనే రాచకొండ కమిషనరేట్ పరిధిలో ట్రే డింగ్‌కు సంబంధించి సుమారు 2కోట్ల వర కు సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయారు. బాలాపూర్‌కు చెందిన ఒక రిటైర్డు సైంటి స్ట్ భార్య ఫోన్ నంబర్‌ను అవరిగఫిన్ ఎన్‌ఎన్‌ఎంఎస్116 అనే పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేశారు.